# శ్రీరామచంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా

జనవరి 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 1


ప్రియమైన సోదరీ, సోదరులారా,

నూతన సంవత్సర శుభాకాంక్షలు. 2009 సంవత్సరానికి ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్ మొదటి సంచికకు సుస్వాగతము. మాస్టరుగారు 2009లోను, ఆ తర్వాత మనం తీసుకోవలసిన నిర్ణయాలను నిర్వచిస్తూ, నూతన సంవత్సరం ప్రారంభమైనది. మాస్టరుగారి సందేశములోని కొంత భాగాన్ని ఇక్కడ పొందుపరిచాము. మాస్టరుగారు ఇటీవల చేసిన ప్రయాణాల్లో తిరుప్పూరు, మాలంపురుఝా, త్రిస్సూర్, కోల్‌కత మరియు ఖరగ్‌పూర్ ప్రధానమైనవి.

ప్రేమ, క్షమ, ఓర్పు మరియు అవగాహన మున్నగు నీతి, నియమాలను అభ్యాసీలు అభివృద్ధిపరచుకోవలసినదిగా, మాస్టరుగారిచ్చిన సందేశానికి స్పందిస్తూ, దేశంలోని అనేక కేంద్రాలలో, ఈ విలువలను నేర్పే అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సంచికలో, అభ్యాసీల శిక్షణా కార్యక్రమాలు, అభ్యాసీల సమావేశాలు మరియు ఇటీవలి ప్రచురణలు చోటుచేసుకున్నాయి. కొంత కేంద్రాల విభాగంలో, SRCM లోని మొట్టమొదటి ఆశ్రమమైన తిరుపతి ఆశ్రమం ప్రత్యేకంగా చెప్పబడింది.

2009 మార్చి సంచికకు, వార్తా విశేషాలు చేరవలసిన ఆఖరుతేదీ ఫిబ్రవరి 15, 2009 - మీ వార్తా విశేషాలను, ఫోటోలతో కలిపి, మీ జోనల్ ఇన్-ఛార్జి ద్వారా పంపండి.

"ఎడిటోరియల్ టీమ్"

## నూతన సంవత్సరానికి మాస్టరుగారి సందేశము

2009

(2008, డిసెంబరు 31న ఇచ్చిన వారి సందేశములోని కొన్ని భాగాలు)

సహజమార్గ అభ్యాసీలుగా, మానవ జీవితాలకు ఒకే ఒక గమ్యము ఉండాలి, అనే విషయాన్ని జ్ఞప్తియందుంచుకోవాలి. అందులో మొదటిది ముక్తి, రెండవది సాక్షాత్కారము, మూడవది-ఆఖరుది, ఆ దివ్యత్వంలో సంపూర్ణ ఐక్యము.

బాబూజీ మహరాజ్ చెప్పినట్లుగా, నేటి ప్రపంచములో, సహజమార్గము, ముక్తి అనే గమ్యాన్ని త్వరగా చేరుకునే, అత్యంత సులభ పద్ధతి. మానవ వికాసానికి, మానవ జీవిత గమ్యానికి, ఈ జీవితములోనే దీనిని సాధించాలనే స్థిరచిత్తము కల్గిఉంటే, తర్వాతి గమ్యమైన సాక్షాత్కారము, భగవంతునిలో సంపూర్ణ ఐక్యము, కష్టమేమీ కాదని బాబూజీ మహరాజ్ నొక్కి వక్కాణించారు.

మనం సృష్టించుకున్న మతంతోను, సంస్కృతితోను, విద్యతోను, సంఘముతోను కల్పించుకున్న వ్యత్యాసాలను మర్చిపోవాలి, మన మనస్సునుండి తొలగించాలి, ఈ మానవ జీవితంలో మనందర్నీ ఒకటిగా ఉంచేది, మనలో ఉన్న "ఆత్మ" అని గుర్తుంచుకోవాలి. అందరిలో ఉండేది ఒకే ఆత్మ, సంస్కారాల మూలంగా శరీరం తప్పు





చేస్తుంది. ముందుగానే నిర్ణయించిన అభిప్రాయాలతోను, పక్షపాతాలతోను, మనస్సు తప్పు చేస్తుంది. ఆత్మ ఎన్నడూ తప్పులు చేయదు.

అందుచేత మీరందరూ ఒక నిర్ణయం తీసుకోవాలని, నేను కోరుచున్నాను. ఓ మాస్టర్, ఈ భూమిపై మానవ జీవితం, అనే దివ్య నాటకాన్ని నడిపిస్తున్నది ఆ దివ్య గురువేనని, చిట్టచివరకు తెలుసుకొని, అది అనుకూలంగా గాని, లేక ప్రతికూలంగా గాని, నాకు గాని, ఇతరులకు గాని, ఏదైతే చేశారని నేననుకున్నానో లేక ఊహించానో, దానికి నన్ను నేను మన్నించుకొని, తద్వారా ఇతరులందరినీ మన్నించేట్లుగా సహాయం చేయండి.

## బెంగుళూరు



మాస్టరుగారు దుబాయ్ నుండి అక్టోబరు 31న వచ్చారు. కొద్దిమంది అభ్యాసీలు వారిని స్వాగతించారు. ఆ తర్వాత "శుభ్ ఎంక్లేవ్" లోని వారి నివాసానికి వెళ్ళారు.

నవంబరు 2వ తేదీ, ఆదివారం మాస్టరుగారు బెంగుళూరులో మూడవ ఆశ్రమాన్ని ప్రారంభించారు. దానికి "పరంధామ్" అని పేరు పెట్టారు. అది ఎంతో సుందరంగా ఎఱుపు ఇటుకలతో నిర్మించబడిన భవంతి, దాని మొదటి అంతస్తులో ధ్యానమందిరము, వంటశాల, లైబ్రరీ మరియు ఆఫీస్ ఉన్నవి. పై రెండంతస్తులలో 32 వసతి గదులు, రెండు గదులు అతిథులకు మరియు రెండు డార్మిటరీలు ఉన్నవి.

సత్సంగ్ తర్వాత మాస్టరుగారు "పరంధామ్" గురించి మాట్లాడుతూ, "పరంధామ్" అంటే, ఒకసారి ఆ నివాసానికి వెళ్ళినవారు, తిరిగి ఈ జీవితంలోకి రారు అని చెప్పారు. మాస్టరుగారు 12వ తేదీ ఉదయం చెన్నైకి బయలుదేరారు. మధ్యలో నాత్రంపల్లి ఆశ్రమంలో కొద్దిసేపు గడిపారు.

## తిరుప్పూరు

మాస్టరుగారు, డిసెంబరు 3వ తేదీ, బుధవారం తిరుప్పూరు వచ్చారు. వారు నేరుగా డైమండ్ జుబిలీ పార్కుకు వెళ్ళారు. ఉల్లాసంగా కన్పించారు. అభ్యాసీలతో మాట్లాడేందుకు కొద్దిసేపు కూర్చున్నారు. మాస్టరుగారు అక్కడ ఒక వారం రోజులు ఉంటారని తెలుసుకొని, అభ్యాసీలు ఎడతెగకుండా వస్తూనే ఉన్నారు. అక్కడ ఉన్నన్ని రోజులు, మాస్టరుగారు ఉత్సాహంగా ఉన్నారు.

సుమారు 2000 చ॥అ॥ విస్తీర్ణంలో, మనపాక్కంలోని వంటశాల మాదిరిగా, నిర్మించబడిన నూతన వంటశాలను, మాస్టరుగారు, డిసెంబరు 5, శుక్రవారం ఉ.6:30కు ప్రారంభించారు. అనుకోని సమయములో వచ్చిన వారే "అతిథులు" అని మాస్టరుగారు అన్నారు. వారిని గౌరవంగా ఆదరించాలి. గ్రహీతను తృప్తి పరచేది అన్నదానము మాత్రమే. ఆహారాన్ని వడ్డించేవారు, అతిథులకు గౌరవంగా వడ్డించాలి. ఆహ్వానించిన వారిని వ్యక్తిగత జాగ్రత్తలతో ఆదరించాలి. అంతేగాని టేబుల్‌పై భోజనము వడ్డించి, అందర్నీ వచ్చి భోంచేయమనరాదు.

ఆదివారం, సత్సంగ్ తర్వాత, ధ్యాన సమయములో మ్రోగే సెల్‌ఫోన్ల గురించి మాస్టరుగారు ఒక గట్టి ప్రకటన చేశారు, "అభ్యాసీలకు ఇంతమాత్రమైనా నిజాయితీ లేకపోతే, ఆశ్రమానికి వచ్చేదెందుకు? మొబైల్ ఫోన్లతో అంత తీరిక లేకుండా ఉండేటట్లయితే, ఇక్కడికి వచ్చే బదులు, ఇంట్లోనే ఉండి ఫోన్‌లో మాట్లాడుకోవచ్చు."

డిసెంబరు 10వ తేదీ, మాస్టరుగారు "ఉదుముల పేట" గ్రామానికి వెళ్ళారు. అభ్యాసీలు ఉదుములపేటకు, దగ్గరలో నున్న గ్రామంలో 5 ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. వారు మాస్టరుగారిని ఎంతో ఉత్సాహంతో ఆహ్వానించారు. మాస్టరుగారు అభ్యాసీలతో ముచ్చటిస్తూ తగినంత సమయాన్ని గడిపారు.



## మాలంపుఝా

మాస్టరుగారు కేరళలోని, మాలంపుఝా SMSF రిట్రీట్ సెంటరులో డిసెంబరు 17 నుండి 20 వరకు ఉన్నారు. ఈ కేంద్రానికి వారు రావడం ఇది నాల్గవసారి. మొట్టమొదటిసారిగా ఇక్కడ మకాం చేశారు. 2008 సంవత్సరానికి, స్కాలర్‌షిప్ శిక్షణా కార్యక్రమము, ఇక్కడ మాలంపుఝా రిట్రీట్ సెంటరులో నిర్వహించ బడుతోంది. అందుచేత సుమారు 40 మంది స్కాలర్లు ప్రపంచం నలుమూలల నుండీ వచ్చిన కో-ఆర్డినేటర్లు, మాస్టరుగారున్న సమయంలో అక్కడున్నారు.



మాస్టరుగారు ధ్యానమందిరానికి, మాస్టరుగారి కాటేజీకి ప్రారంభోత్సవం చేశారు. అక్కడకొచ్చిన అభ్యాసీలతోను, స్కాలర్లతోను మాట్లాడుతూ, మాస్టరుగారు చాలాసేపు గడిపారు. వారు విశ్రాంతితోను, ఉల్లాసంగాను ఉన్నారు.

మాస్టరుగారు, క్రొత్త లైబ్రరీలో స్కాలర్ల సమూహంతో ఇలా చెప్పారు "ప్రపంచాన్ని మార్చేందుకే ప్రజలు ఆధ్యాత్మిక జీవితంలోకి వస్తుంటే, వాళ్ళేమీ సాధించలేరు. మిమ్మల్ని మీరు మార్చుకునేందుకు వస్తే మాత్రం, విజయం తప్పక లభిస్తుంది. అప్పుడు కూడ మిమ్మల్ని మీరు మార్చుకునేందుకు ప్రయత్నించాలి. నేను హామీ ఇస్తున్నాను."

## త్రిస్సూర్

2008, డిసెంబరు 19వ తేదీ, కేరళ, త్రిస్సూర్‌లోని పుషక్కార్ యోగాశ్రమ, ధ్యానమందిరాన్ని మాస్టరుగారు ప్రారంభించారు. త్రిస్సూర్ పట్టణానికి 5 కి.మీ. దూరంలో త్రిస్సూర్-కన్నమ్‌కులమ్ రహదారిపై ఈ ఆశ్రమ మున్నది. మాస్టరుగారు సత్సంగము నిర్వహించి ప్రసంగించారు. హృదయమిచ్చే సలహాను పాటించవలసిందిగా నొక్కి వక్కాణించారు. అప్పుడు ఆ దివ్యత్వమే ఇక్కడ హృదయంలో ఉండే నిజమైన దివ్యత్వమనీ, అదే మన సంక్షేమానికి, ఒకే ఒక నిజాయితీగల మిత్రుడనీ తెల్పారు. విదేశీ అభ్యాసీలు 40 మందితో సహా సుమారు వెయ్యి మంది అభ్యాసీలు ఆ ఉత్సవంలో పాల్గొన్నారు. సత్సంగ్ తర్వాత, తనకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వసతి గృహంలో మాస్టరుగారు, అభ్యాసీలతో కొంత సమయం గడిపారు. మధ్యాహ్న భోజనం తర్వాత మాస్టరుగారు మాలంపుఝా వెళ్ళారు.




## కోల్‌కత

మాస్టరుగారు 2008, డిసెంబరు 25 వ తేదీ చెన్నై నుండి కోల్‌కత వచ్చారు. వారితో కూడ 35 మంది అభ్యాసీలు విమానంలో వచ్చారు. 26వ తేదీ మధ్యాహ్నం, మాస్టరుగారు, వారి కాటేజీకి వెలుపలనున్న పచ్చిక మైదానంలోకి వచ్చి కూర్చున్నారు. కోల్‌కత ఆశ్రమంలోని అద్భుత వాతావరణాన్ని ఆనందిస్తూ ఇలా అన్నారు "మన ఆశ్రమాలు ప్రతి ఒక్కటీ శాంతి ఒయాసిస్సుల్లాంటివి". ఇలాంటి ప్రపంచాన్ని బయట ఎందుకు సృష్టించలేకపోతున్నాము, అని అడిగిన ప్రశ్నకు ఇలా సమాధానమిచ్చారు. "మనమొకప్పుడు ఆనందించిన, సంతోషాన్ని, సంతృప్తిని, చక్కటి ఆరోగ్యాన్ని ధనదాహం ఇప్పుడు దోచేస్తోంది" అని మాస్టరుగారన్నారు.



ఖరగ్‌పూర్‌లోని CREST కు మాస్టరుగారు 29వ తేదీ, పునాదిరాయి వేశారు. ఇండియాలో, బెంగుళూరు తర్వాత ఇది రెండవది. మాస్టరుగారు ఐదెకరాల క్యాంపస్‌లో నడుస్తూ, తనను అనుసరిస్తున్న సమూహాన్ని, రావద్దని కొంత హాస్యంతోను, కొంత సూటిగాను ఇలా అన్నారు "ఆధ్యాత్మికంగా నన్ను అనుసరించండి, మరింకోలా కాదు".

సత్సంగ్ తర్వాత మాస్టరుగారు బాధ్యతను గురించి ఇలా మాట్లాడారు. "ఈ భూమ్మీద మనల్ని గురించి (హృదయాన్ని చూపిస్తూ) మనం తీసుకోవాల్సిన బాధ్యత అన్నిటికన్నా మిన్న". మధ్యాహ్న భోజనం తర్వాత మాస్టరుగారు కోల్‌కత వెళ్ళారు. మరుసటి దినం మధ్యాహ్నం, సుమారు 40 మంది అభ్యాసీలతో, మాస్టరుగారు విమానంలో చెన్నై వెళ్ళారు.






### సత్ఖోల్‌కు దరఖాస్తులు:

2009 సంవత్సరానికి సత్ఖోల్ వెళ్ళేందుకు దరఖాస్తు ఫారాలు ఆన్‌లైన్‌లో లభించును. http:/www.srcm.info/satkhol/satkhol_home.htm

**స్ప్రింగ్ బ్యాచ్‌లు :** జనవరి నుండి మార్చి వరకు (బ్యాచ్ 249-259) ఆన్‌లైన్‌లో ఇప్పుడే దరఖాస్తు చేయవచ్చు.


**వేసవి బ్యాచ్‌లు :** ఏప్రిల్-జూన్ (బ్యాచ్ 260-271) ఆన్‌లైన్‌లో జనవరి 10 నుండి దరఖాస్తు చేయవచ్చు.

**వింటర్ బ్యాచ్‌లు :** సెప్టెంబరు-డిసెంబరు (బ్యాచ్ 272-281) ఆన్‌లైన్‌లో జూన్ 10 నుండి దరఖాస్తు చేయవచ్చు.

దరఖాస్తు ఫారాలు పూర్తి చేసేముందు, దయచేసి మార్గదర్శక సూత్రాలు పరిశీలించండి.


ఇంటర్నెట్ అందుబాటులో లేకపోతే, మీ ప్రిసెప్టరు, CIC, ZIC ల సహాయము పొందండి. ఏదైనా అనుమానముంటే, సత్ఖోల్ ఆశ్రమ పరిపాలన కార్యాలయాన్ని ఉ.10-12 మధ్య, సా.3-4.30 మధ్య ఈ క్రింది ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించండి. 044 2252 1099 లేక 044 4217 1111 ext. 218.

## నూతన ప్రచురణలు





**The principles of Sahaj Marg – Vol. XIV.** దీనిని మాస్టరు గారు 2009, జనవరి ఒకటవ తేదీ ఆవిష్కరించారు. మాస్టరుగారు 1991 ప్రథమార్ధంలో చేసిన 25 ప్రసంగాలు ఇందులో ఉన్నాయి.


320 పేజీలున్న ఈ పుస్తకంలో వివిధ అంశాలైన గమ్యము, వలంటీర్ సేవ, బాధను అధిగమించుట, నాయకత్వము మరియు మాస్టర్ గురించి ఉన్నవి.




**"The Fruit of the Tree".** ఈ పుస్తకం ద్వితీయ ముద్రణ 1987లో జరిగినది. దీనిలో మాస్టరుగారి ప్రసంగాలు, ప్రశ్నలకు మాస్టరుగారి సమాధానాలు ఉన్నవి. ఈ ప్రసంగాలు, మాస్టరుగారు అమెరికా, ఇటలీ మరియు జర్మనీ దేశాల్లో 1986-సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో చేసిన ప్రయాణాలలోని ప్రసంగాలు.




**Heart Speak 2006** దీని మరాఠీ అనువాదము మాస్టరుగారు 2006లో జనవరి నుండి డిసెంబరు వరకు, ఇండియాలోను, విదేశాల్లోను చేసిన విస్తృత ప్రయాణాల్లోని ప్రసంగాల సమాహారము. దీనిలో మాస్టరుగారు, తిరుప్పూర్, బెంగుళూర్, చెన్నై, అహమ్మదాబాద్, కాన్పూర్, హైదరాబాద్, పూనే, రాయపూర్, రోమ్, డెన్మార్క్, జర్మనీ, ప్రేగ్, దుబాయ్, సింగపూర్ మరియు మలేషియాల్లో ఇచ్చిన సందేశాలున్నవి.




**Constant Remembrance** 2009, జనవరి సంచిక త్వరలో పంపిణీ చేయబడును. 2009 ఏప్రిల్ సంచికకు విషయము – కృతజ్ఞత (Gratitude). దీనిని గురించిన మీ కథనాలు గాని, సహజమార్గ సాధనలో మీరు గ్రహించినది గాని పంపవచ్చు. ఈ క్రింది చిరునామాకు 2009, ఫిబ్రవరి 1 లోపల పంపండి. cr@srcm.org

### మనపాక్కం ఆశ్రమంలో వరదలు

నవంబరు 26వ తేదీ వర్షము ప్రారంభమైనది. బంగాళాఖాతములోని తుఫాను కారణంగా, సాయంత్రానికి కుంభవృష్టి కురిసింది. ముందు జాగ్రత్త చర్యగా, ఆశ్రమంలో ఉండేవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చాలా వస్తువులు కూడ సురక్షిత ప్రాంతాలకు తరలించబడినవి.

27వ తేదీ సాయంత్రానికి, ఆశ్రమంలోని వారినందరినీ, ఆశ్రమానికి ఎదురుగా నున్న Garden of Hearts అపార్టుమెంటుల్లోకి తరలించడం జరిగింది. అర్ధరాత్రి అయ్యేసరికి, కాటేజ్‌లోని, సహజ్ రివర్ (Sahaj River) బ్రిడ్జ్ పైనుండి నీళ్ళు ప్రవహించడం మొదలైనది. నీటిమట్టము అపాయకరంగా హెచ్చుతూనే ఉంది. అర్ధరాత్రి 1.30 గంటలకు "లయన్ గేట్" గోడ కూలిపోయింది. కొద్ది నిముషాల్లోనే కాటేజ్ ఒకటిన్నర అడుగుల లోతు నీళ్ళలో మునిగిపోయింది. ఆశ్రమం పూర్తిగా, పాత మెడికల్ సెంటర్ వద్ద 12 అడుగుల లోతు నీళ్ళలో మునిగిపోయింది.

28వ తేదీ ఉదయం కూడ వర్షము తగ్గలేదు. పరిసరాల్లోని సరస్సులనుండి, అడయార్ నది నుండి వచ్చే నీళ్ళతో ఈ సమస్య హెచ్చింది. మధ్యాహ్నానికి రాయపురం ప్రాంతాలనుండి బెస్తవారు, తెప్పలు, రబ్బరు డింగీలు ఆశ్రమానికి వచ్చాయి. బెస్తవారు, కోస్ట్ గార్డులు కలిసి ఇండ్లలో నీటి దిగ్బంధములో నున్న 50 మందిని రక్షించారు.

29వ తేదీకి నీటిమట్టము ధ్యానమందిరం చుట్టూ తగ్గినది. పరిశీలనార్థము మాస్టరుగారు వచ్చారు. ఆయన చుట్టూ తిరిగి అనేకచోట్లు చూసి, గాయత్రికి వెళ్ళారు. 3వ తేదీ మాస్టరుగారు ఆశ్రమంనుండి తిరుప్పూరు వెళ్ళారు.

వరదల తర్వాత శుభ్రం చేసేందుకు, ఇండియాలో అనేక ప్రాంతాలనుండి వలంటీర్లు సమూహాలుగా రావడం ప్రారంభమైనది. డార్మిటరీలు, వంటశాల, మరుగుదొడ్లు మరియు ఇతర స్థలాలను వలంటీర్లు శుభ్రపరిచారు. ఈ సమయంలో ఆశ్రమంలోని సౌకర్యాలేవీ లేవు.

మాస్టరుగారు తిరిగి డిసెంబరు 31వ తేదీ, ఆశ్రమ వంటశాలను, క్యాంటీన్‌ను, ఆశ్రమంలో ఉండే అభ్యాసీల సమక్షంలో ప్రారంభించారు. ఆ సాయంత్రము ధ్యానమందిరంలో సంగీత కచ్చేరీ జరిగింది. మాస్టరుగారు, అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తుతూ ఆ అర్ధరాత్రి ధ్యానమందిరంలో సత్సంగ్ నిర్వహించారు. జనవరి 1వ తేదీ ఉదయం 9 గంటలకు సత్సంగ్ నిర్వహించి, ప్రసంగించారు. అందరి కృషి ఫలితంగా ఆశ్రమం, మామూలు స్థితికి వచ్చింది. నియమిత సూత్రాల కనుగుణంగా అభ్యాసీలుండవచ్చు. ఈ కృషిలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు.

Master's Cottage



Dining Area



శ్రీరామచంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా
జోనల్ రౌండప్
జనవరి 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 1

## ఉన్నత శిక్షణా కార్యక్రమము – జైపూర్

2008, నవంబరు 30వ తేదీ జైపూర్, జోనల్ ఆశ్రమంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమము నిర్వహించబడినది. సహజమార్గములో 1 సంవత్సరము పైగా సాధనచేస్తున్న 85మంది అభ్యాసీలు విభిన్నకేంద్రాలనుండి వచ్చి పాల్గొన్నారు. సమావేశాల్లో ఈ క్రింది అంశాలు చర్చించబడినవి. నిరంతర స్మరణ, మిషన్ సాహిత్యం చదవడం యొక్క ప్రాముఖ్యత, సరియైన వైఖరి మరియు నడవడిక యొక్క ఆవశ్యకత, మార్పు, వలంటీర్ల పాత్ర, ప్రతిరోజు సాధనలోని దోషాల నివారణవ ఋన్నగునవి.అ జ్మీరు౯ంద్రఅ భ్యాసీలచే,( కొత్తగాఅ భిలషించే వారికి, సహజమార్గాన్ని ఎలా పరిచయం చెయ్యాలో తెల్పే చిన్న నాటిక ప్రదర్శింపబడింది.

## క్రొత్తగా చేరిన వారి కొరకు - కార్యక్రమము - బరోడా



వడోదర ఆశ్రమ ప్రాంగణములో 2008, అక్టోబరు 19, ఆదివారము, సాధన క్రొత్తగా ప్రారంభించిన వారి కొరకు కార్యక్రమము నిర్వహించబడినది. మధ్యాహ్నం వరకు జరిగిన ఈ కార్యక్రమం, సహజమార్గ సాధనలోని మౌలి కాంశాలకు ప్రాధాన్యత నివ్వబడినది. ఐస్‌బ్రేకర్ సమావేశాలతో, ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది, పాల్గొన్నవారిలో సోదర భావము కలిగింది. చర్చలు, విపులీకరణలు, ప్రయోగాత్మక సాధనలు మరియు నివేదికలతో ఈ కార్యక్రమములో అందరూ పాల్గొన్నట్లు జరిగింది.

## సాధనా కార్యక్రమము - షాజహాన్‌పూర్



నవంబరు 12 నుండి 16 వరకు షాజహాన్‌పూర్ ఆశ్రమంలో, హిందీలో, మొట్టమొదటి సాధనా శిక్షణా కార్యక్రమము, సెంటర్ ఇన్‌ఛార్జిగా నున్న సో॥ సర్వేష్‌చంద్ర గారిచే ప్రారంభించబడినది. బాబూజీ మహరాజ్‌గారు మనం ఎలా తయారవ్వాలని ఆశించారో, అలా ప్రతి ఒక్కరూ కావాలని చెబుతూ షాజహాన్‌పూర్ ఆశ్రమ ప్రాముఖ్యతను గురించి చెప్పారు. అభ్యాసీలు వాళ్ళ జీవితాల్లో జరిగిన ఐదు వాస్తవాలను, ఐదు వ్యతిరేక విషయాలను, రాయడానికి ప్రోత్సహించారు. ఇది వారి స్వయం నిర్ణయానికి, అంగీకారా నికి, మార్పుకి తోడ్పడుతుంది.

ఆరు గ్రూపులుగా విభజింపబడి, వారు చర్చించిన విషయాలలోని సారాం శాన్ని నివేదించారు. అధ్యాపకులుగా నున్నవారు, ప్రశ్నలకు సమాధానాలిచ్చి, కార్యక్రమాన్ని ముగించారు.

## అభ్యాసీ శిక్షణా కార్యక్రమము – పైథాన్

2008, నవంబరు 9వ తేదీ, పైథాన్ నందు అభ్యాసీల శిక్షణా కార్యక్రమము నిర్వహించబడినది. ఇదే ప్రథమంగా నిర్వహించబడిన శిక్షణా కార్యక్రమము. పైథాన్, అహమ్మద్ నగర్ పరిసర కేంద్రాలనుండి 143 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వివిధ అంశాలు, సహజమార్గ పరిచయము, ధ్యానము, సహజమార్గ గురువులు, నిర్మలీకరణ దాని ప్రాముఖ్యత గురించి చెప్పబడినవి. మాట్లాడిన వక్తలందరూ, అభ్యాసీలకు చక్కగా అర్థమయ్యేలా విషయాన్ని దృశ్య పరికరాల ద్వారా విశదీకరించారు. ముంబయి కేంద్రానికి చెందిన సో॥ తుషార్ ప్రధాన్‌గారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రోతల నుండి చక్కటి స్పందన లభించింది మరియు అది వారికి చాల ఉపయుక్తమైనదని భావించారు.

## యువతకోసం సదస్సు - అహమ్మదాబాద్




మంచి నడవడిక కలిగి ఉండాలని, చెన్నైలో సోదరుల నుద్దేశించి, మాస్టరుగారు చేసిన ప్రసంగానికి అనుగుణంగా, డిసెంబరు 14వ తేదీ అహమ్మదాబాద్‌లో యువత కొరకు ఏర్పాటైన సదస్సులో – "ఆధ్యాత్మిక జీవితానికి – నడవడిక పునాది" అనే అంశాన్ని తీసుకున్నారు.

ఈ విధమైన సదస్సుల ద్వారా, తమలో తాము సమీక్షించుకొని, తాము క్లిష్టపరచుకొన్న తమ జీవితానికి, పరిష్కారాన్ని కనుగొనవచ్చు.

మిషన్ కార్యక్రమాల్లో యువత పాల్గొనవలసిన అవసరాన్ని విశదీకరించిన తర్వాత, డజన్లకొద్దీ యువకులు క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాల్లో పాల్గొనడానికి ముందుకు రావడం చాల ప్రయోజనకరమైనది. ఈ అభిలాషనూ, ఉత్సాహాన్నీ యువతలో 2009లో కూడ కొనసాగేటట్లు చూడాలి.

## అభ్యాసి శిక్షణా కార్యక్రమము - ఖనాపూర్, బెల్గాం జిల్లా

బెల్గాంనుండి 15 మంది అభ్యాసీలు, బీదర్‌లోని సో॥ రాజు కషంపూర్కర్‌తో కలసి, ఖనాపూర్‌లోని క్రొత్త అభ్యాసీలను కలిశారు. అభ్యాసీగా నున్న ఒక ప్రిన్సిపాల్, తమ పాఠశాల ఆవరణను, ఈ సమావేశము నిర్వహించు కోవటానికిచ్చారు.

ఈ కార్యక్రమాన్ని అందరూ చక్కగా ఆదరించారు. మిషన్ యొక్క విలువలను అసాధారణ రీతిలో అంగీకరిస్తూ, సహజమార్గ సాధనను చక్కగా అర్థం చేసుకున్నారు. సత్సంగ్ తర్వాత కార్యక్రమము, మాస్టర్స్ ఛాయిస్ నుండి తీసుకోబడిన సో॥ వస్త్రాదుగారి, ఇంపైన గానంతో ప్రారంభమైనది. ప్రోగ్రామ్ తర్వాతి భాగము, సాధారణ అభ్యాసి శిక్షణా కార్యక్రమములాగే, అన్నిరకాలైన హంగులతో, నిర్వహించబడినది. వేర్వేరు వక్తలు, సహజమార్గ సాధనను గురించిన అన్ని అంశాలపై మాట్లాడారు. సాయంత్రం సత్సంగ్‌తో కార్యక్రమము ముగిసినది. అభ్యాసీలందరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కొద్దిమంది మాస్టరుగారిని వీలైనంత త్వరలో దర్శించాలనే కోరికను వ్యక్తం చేశారు.

శ్రీరామచంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా
జనవరి 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 1

## VBSE కార్యక్రమము - ఉపాధ్యాయులకు - అహమ్మద్‌నగర్



మహారాష్ట్రలోని అహమ్మద్‌నగర్ ప్రైమరీ పాఠశాలలో 2008, నవంబర్ 7వ తేదీ, మరాఠీలో VBSE కార్యక్రమము నిర్వహించబడినది. ఈ పాఠశాలలోనే ప్రతి ఆదివారము సత్సంగ్ జరుగుతుంది. నేటి సంఘములో విలువల యొక్క ఆవశ్యకతను సో॥ విశ్వాస్ తిల్లు ప్రధానంగా చెప్పారు. స్మృతి అనుసరించే పద్ధతిని, విలువల ఆధారిత విద్యను ఏ విధంగా పాఠశాలల్లో చేపట్టవచ్చో సో॥ తుషార్ ప్రధాన్ విశదీకరించారు.

పెద్ద నగరాల్లో కన్నా, చిన్న పట్టణాలలోనే నైతిక విలువలకు అంటిపెట్టుకుని ఉన్నారనీ, అర్థమౌతోంది. అయితే పరిశీలక బృందం అనుభవం ఏమంటే - చిన్న పట్టణాల్లో కూడ టి.వి.లు వచ్చిన తర్వాతే మానవ విలువలను కలిగి ఉండాలనే అవసరం, అధిక ప్రాచుర్యములోకి వచ్చింది.

నేటి చిన్నారులు, ఈ పోటీ ప్రపంచంలోకి, మరియు కసాయితనాన్ని పోలిన పోటీకి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూజ్యులైన వారిచే నెట్టబడు చున్నారు. మానవతా విలువలకు ప్రాధాన్యమిస్తూ, నేటి ప్రపంచంలోని ఒత్తిడులను సమతుల్యము చెయ్యాలి. విలువలను బోధిస్తే, మనల్నెవరూ బాధించరు అనేది సామెత. విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుటలో ఉపాధ్యాయులు ముఖ్యపాత్ర పోషిస్తారు. విద్యార్థులు తమపై ఉంచిన నమ్మకాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి.

కథలు, ప్రయోగాలు, చురుకైన కార్యక్రమాల ద్వారా, విలువలను ఏ విధంగా కలిపి చెప్పాలో చేసి చూపించారు. స్మృతి వారిచే తయారుచేయబడిన “సిలబస్” లో, ఏ వయస్సులో ఏ విలువ నేర్పించవచ్చో విశదీకరింపబడినది. ప్రసంగాల తర్వాత, ప్రశ్నలు-సమాధానాల కార్యక్రమము నిర్వహించ బడినది.

స్మృతి నుండి వచ్చిన టీము సభ్యులకు, ప్రిన్సిపాల్ మరియు ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెల్పారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులొకరు, చెప్పిన కృతజ్ఞతా వాక్యాలు అందర్నీ హత్తుకున్నాయి.

### ముఖ్య గమనిక

మాస్టరుగారి వ్యక్తిగత సంభాషణలు లేక సాధారణ ప్రసంగాలు, అనుమతి లేకుండా, అభ్యాసీలు ఆడియో లేక వీడియో రికార్డు చేయరాదు.

ముందు అనుమతి లేకుండా, మాస్టరుగారి వ్యక్తిగత ప్రసంగాలను, సమావేశాలను, వెబ్‌సైట్‌లో కూడ ఉంచకూడదని సలహా నివ్వడమైనది.



## ఉపాధ్యాయులకు - విద్యార్థులకు VBSE ప్రోగ్రామ్ - రాణిగంజ్

జ్ఞానభారతి పాఠశాల వారి కోరికపై నవంబరు 14, 15 తేదీల్లో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, రాణిగంజ్ కేంద్రము వారిచే ఒక కార్యక్రమము నిర్వహించబడినది. సో॥ అనిల్, సో॥ పంకజ్ రజక్, సో॥విజయ్ చౌధురీ, సో॥ సుషాంత్, అండాల్‌నుండి సో॥ శేఖర్ ఈ కార్యక్రమానికి సహకరించారు.

9 నుండి 12 తరగతుల విద్యార్థులు, ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో చక్కటి స్పందనతో ఆనందించారు. కార్యక్రమం ముగిసేవరకూ, ప్రిన్సిపాల్ మరియు నిర్వాహకులు ఉన్నారు. సుమారు 300 మంది విద్యార్థులు, ఇటువంటి కార్యక్రమాల ద్వారా స్కూలు అభివృద్ధికి సహాయపడాలని, వారి అభిప్రాయాలలో రాసి ఇచ్చారు. విలువల ఆధారిత విద్యపై, స్మృతి వారి అభిప్రాయాలను, స్లైడ్ల ద్వారా, పవర్ పాయింట్ ద్వారా ఎక్కువగా తెలియపర్చారు.

మరురోజు ఉపాధ్యాయుల కొరకు పవర్ పాయింట్‌ను ఏ విధంగా ఉపయోగించాలో, స్మృతి వారి ప్రయోగాలను తెలిపారు. అందరికీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంది. చాలామంది తాము ఉత్తమ మానవులుగా, తద్వారా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉండటానికి ప్రయత్నిస్తామని చెప్పారు.

## VBSE గురించి తల్లిదండ్రులకు - రాంచి కేంద్రము

రాంచిలోని, లాల్‌పూర్ గృహ సముదాయములో, 2008, నవంబరు 15న 30 మంది తల్లిదండ్రులకు VBSE గురించి తెల్పబడింది. మన సంస్థలో లభిస్తున్న VBSE కరిక్యులమ్ యొక్క స్వరూపాన్ని గురించి, పాల్గొన్నవారికి తెలియపర్చి తద్వారా వారి పిల్లలకు సరియైన విలువలను నేర్పించటమే ఈ కార్యక్రమము యొక్క ముఖ్యోద్దేశము.

సో॥ సునందా చౌహాన్, అనితా తివారి, అనూరాధా చౌహాన్, సో॥ అరుణ్ కుమార్ లాల్, పవన్ సహాయ్ మరియు మనోజ్ తివారి ఈ కార్యక్రమంలో తమ అభిప్రాయాలను తెల్పుతూ సభికులకు విషయాన్ని పరిచయం చేశారు.

ప్రయోగాల ద్వారా, విలువలను నేర్పించడం, ఈ కార్యక్రమానికే తలమానికము. సభికుల్లో ముగ్గురు ఉపాధ్యాయులు కూడ ఉన్నారు. వారు తమ పాఠశాలలకు ఇటువంటి కార్యక్రమాలు అందుబాటులో ఉన్నవనే సందేశాన్ని తీసుకెళ్ళారు. మరికొన్ని పాఠశాలలు ఇటువంటి కార్యక్రమాలను చేపట్టగలవని రాంచి సెంటరు ఆశిస్తున్నది.



శ్రీరామచంద్ర మిషన్®

# ఎఖోస్ ఇండియా

జనవరి 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 1


## డెయోరియో ఆశ్రమ ప్రారంభోత్సవం



అభ్యాసీ సోదర సోదరీమణులు అందించిన శారీరక, ఆర్థిక సహకారంతో ఉత్తరప్రదేశ్‌లోని డెయోరియాలో ఒక ఆశ్రమం నిర్మించబడింది.

ముందుగా నిర్ణయించిన ప్రకారం ZIC సో॥ నర్సింగ్ వర్మ, గోరఖ్‌పూర్ ప్రశిక్షకులు సో॥ ఎ.కె. సింగ్, సో॥ డి.డి. పాండే, సో॥ రామశంకర్ దీక్షిత్, సో॥ వినోద్ మోహన్ పాండేగార్లతో బాటుగా సో॥ యు.ఎస్. వాజ్‌పాయిగారు విచ్చేసి ధ్యానమందిరాన్ని ప్రారంభించారు.

డెయోరియా చుట్టుప్రక్కలగల సెంటర్లయిన సహోదర్ పట్టి, లక్ష్మిగంజ్, కప్తాన్‌గంజ్, ప్రద్రౌనా, కస్య (కౌశినగర్), నదవార్‌ఘాట్, ఖుఖుంద్, జమీరా, శిశ్వా, గోరఖ్‌పూర్‌లనుండి దాదాపు 200 మంది అభ్యాసీలు అక్కడ సత్సంగముకు హాజరయ్యారు.

అక్కడ నిర్వహించిన ఆధ్యాత్మిక సభకు అక్కడి పెద్దలు, డాక్టర్లు, ఇంజనీర్లు, విలేకరులు, వ్యాపారస్తులు హాజరయ్యారు. మొదటగా సో॥ రామశంకర్ దీక్షిత్‌గారు ఆశ్రమ నిర్మాణం గురించి మాట్లాడారు. సో॥ వర్మగారు శ్రీ రామ చంద్ర మిషన్ స్థాపన గురించి, మాస్టర్ల గురించి, సంస్థ ఉద్దేశ్యం గురించి వివరించారు. సో॥ వాజ్‌పాయిగారు 'ఆధ్యాత్మికత ఎందుకోసం', 'దాని ఆవశ్యకత', 'మనస్సును క్రమబద్ధీకరించడం, స్వాధీనపరచుకోవడం' అనే విషయాలపై వివరణ ఇచ్చారు.

## మహారాష్ట్రలోని చంద్రపూర్ సెంటరులో భూమి రిజిస్ట్రేషను

చంద్రపూర్ సెంటరు అభ్యాసీలు సో॥ అమర్‌సింగ్ రాథోడ్, సోదరి సుస్మిత రాథోడ్ గార్లు నాలుగు ఎకరాల స్థలాన్ని చంద్రపూర్ సెంటరు నిమిత్తం ఇచ్చారు. ZIC డా॥ సుభాష్ వైద్య, CIC సో॥ ఎల్.కె. గోయెల్ గార్ల సమక్షంలో, సంస్థ జాయింట్ సెక్రటరీ, సో॥ ఎ.పి. దురైగారు నవంబరు 26న ఆ స్థలాన్ని రిజిస్టరు చేయించారు.

SRCM ఆశ్రమ క్రొత్త స్థలంలో సత్సంగం నిర్వహించారు. సో॥ ఎ.పి. దురైగారు మాట్లాడుతూ స్థలం బహూకరించడం గురించి పొగిడారు. ఆయన మాటలలో మాస్టరుగారి పట్ల కృతజ్ఞతాభావం తొణికిసలాడింది. దానిని బహూకరించిన వారి ప్రేమ, అభిమానాన్ని వారు కొనియాడారు. చక్కని సోదరభావాన్ని పెంపొందించుకోవాలనీ, వాలంటరీ పనిలో ఇంకా నిమగ్నమవ్వాలని ఆయన అర్థించారు.

అంతకు ముందు రోజు INC, MBA కాలేజీలో, అందులోని విద్యార్థులకు, ప్రజలకు ఒక ఓపెన్ హౌస్ నిర్వహించారు. మొత్తం 150 మంది దానికి హాజరు అయ్యారు. సో॥ ఎ.పి. వాజ్‌పాయిగారు ఆధ్యాత్మికతలో మంచి సామర్థ్యము గల, సజీవ గురువర్యుని ప్రాధాన్యతను వివరించారు. సో॥ వైద్యగారు పద్ధతి గురించి హిందీలో వివరించారు.

## ఉత్తరాఖండ్‌లో ఒక మంచి ప్రయోగం



కనీసం ఒక క్రొత్త సెంటరును మొదలుపెట్టాలనే ఉద్దేశ్యంతో గంగోలిహట్, అల్‌మోరా, రాణీఖేత్‌లనుంచి ఒక ప్రశిక్షకుడు, ముగ్గురు అభ్యాసీలు కలసి కొన్ని స్థలాలలో ఓపెన్‌హౌస్‌లు నిర్వహించి, చాలాకాలం నుంచి ప్రశిక్షకులు అందక సిట్టింగులు లేని అభ్యాసీలకు సిట్టింగులు ఇచ్చుకుంటూ ప్రయాణించారు. వారి కార్యక్రమం ఇలా ఉంది :

మేము డిసెంబరు 13న ఆల్‌మోరాలో బయలుదేరి మొదటగా గంగోలిహట్‌లో ఆగాము. అది 15 మంది అభ్యాసీలతో కూడిన క్రొత్త సెంటరు. అభ్యాసీల కుటుంబాలు, స్నేహితులతో కలసి 14వ తేదీన ఓపెన్‌హౌస్ నిర్వహించాము. దానికి 40 మంది హాజరయ్యారు. మరుసటి రోజు ప్రభుత్వేతర సంస్థ అయిన 'జాగ్‌రే పహార్' యొక్క ఉద్యోగులను ఆహ్వానించి ప్రసంగించాము. అటువంటి ఆధ్యాత్మిక ప్రసంగాలు వారి పనివారు, సూపర్‌వైజర్లు, ఆ గ్రామ ప్రజలు అందరి ఉపయోగార్థం నెలకొకసారైనా నిర్వహించమని వారు కోరారు.

డిసెంబరు 15న పితోరాఘర్ చుట్టుప్రక్కల గల అభ్యాసీలను కలిశాము. ఈ మధ్యకాలంలో మెదడులో కణితికి శస్త్రచికిత్స జరిగిన చాండక్ గ్రామ సోదరి అభ్యాసీని కలిసి, ఆమె ఇంటివద్దనే ఆమెకు సిట్టింగు ఇవ్వడం జరిగింది. ఆమె కూడా చాల సంతోషించింది. థాయ్ వద్ద కొద్దిసేపు ఆగి, దాదాపు రెండు సంవత్సరాలు సుమారు నుండి సాధన మానివేసిన ఒక సోదరిని కలిసాము. ఆమెకు సిట్టింగు తర్వాత తిరిగి ధ్యానం చేయడానికి ఆమె నిర్ణయించుకొన్నది.

చౌకోరీలో రాత్రి బసచేసి, విజయపూర్ ఇంటర్మీడియట్ కాలేజి, విజయపూర్ యొక్క సిబ్బందిని కలిశాము. సహజమార్గము, విలువ ఆధారిత ఆధ్యాత్మిక విద్యాబోధన గురించి, కాలేజి స్టాఫ్‌తో మాట్లాడాము.

గారూర్ చేరినప్పుడు మాకు సన్నిహితులను కొంతమందిని కలిసాము. ఆరోజుంాత్రేసి ట్టింగులుతీ సుకోవడానికివ ఖగ్గురుఅ ంగీకరించారు.ఆ మరుసటిరోజు కొంతమంది కర్షక అభ్యాసీలను కలిసి మరికొన్ని పరిచయాత్మక సిట్టింగులు నిర్వహించాము. దృశ్య, శ్రవణం, మరియు ఫోటోలను ఈమధ్య విడుదల అయిన సంస్థ పుస్తకాలను కూడ మేము కూడా తీసుకువెళ్ళాము. క్రొత్త అభ్యాసీలు కొందరు వాటిని ఉత్సుకతతో తీసుకున్నారు.

మాస్టరుగారి దయతో డిసెంబరు 21, ఆదివారం రోజున ఏడుగురు క్రొత్త అభ్యాసీలు గరూర్ క్రొత్త సెంటరులో సత్సంగంలో పాల్గొన్నారు. ఆల్‌మోరా/రాణీఖేత్ ప్రశిక్షకులు ఇక్కడి అభ్యాసీలను చూసుకుంటారు.



శ్రీరామచంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా
జనవరి 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 1

## SRCM సిక్కిం క్రొత్తదనం

'ధ్యానం ద్వారా ఒత్తిడి తగ్గించుకోవడం' మీద ప్రభుత్వ అధికారులకు సిక్కింలోని గ్యాంగ్‌టక్‌లో నవంబరు 6 నుండి 8 వరకు SMRTI వారు నిర్వహించారు. దీనికి సిక్కిం ప్రభుత్వం చేయూతనిచ్చింది. మన సంస్థలో ప్రశిక్షకుడైన సో॥ రవీంద్ర తిలంగ్, IAS , వ్యవసాయము, తోటల పెంపకం శాఖల సెక్రటరీ గారు దానిని కో-ఆర్డినేట్ చేశారు.

సదరు శాఖల అమాత్యులు శ్రీ సోమనాథ్ పౌడ్యాల్ గారు దానికి ముఖ్య అతిథిగా విచ్చేయగా, MLA శ్రీ భీమ్ ధుంగెల్ గారు గౌరవ అతిథిగా ప్రారంభ సభకు హాజరయ్యారు. సిక్కింవారి సంఘంలో ఇప్పుడున్న తీరు గురించి బాధపడ్డారు. ఈ రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకునేవారి సంఖ్య చాల ఎక్కువని బాధపడ్డారు. సరైన సమయంలో, ఆ రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరమైన సమయంలోఇ టువంటివ ంచికార్యక్రమంని ర్వహించడంప ట్లవ ంతో సంతోషించాము.

'ఒత్తిడి-వైద్యము' అనే విషయంమీద డా॥ పరిప్లవి గారు ఒక ప్రజంటేషను సమర్పించారు. సో॥ అరుణ్‌దేవ్‌గారు విశ్రాంతి పొందే పద్ధతులను సోదాహరణంగా వివరించారు. ఆ తరువాత సో॥ గ్యాన్ శరిన్ 'సమతుల్య జీవనం' అనే విషయం మీద మాట్లాడగా, సో॥ తెలంగ్ సహజమార్గ ధ్యానపద్ధతిని వివరించారు. 34 మంది సాధన ప్రారంభించడానికి ఉత్సుకతను కనబరచారు.

రెండవ రోజున సోదరి సీత-'సార్వత్రిక విలువలు', సో॥ శరిన్- 'మనస్సును క్రమపరచడం', సో॥ దేవ్ - 'మానవ వికాసము' అనే విషయాల మీద ప్రసంగించారు. చివరగా 'మాస్టరుగారి చేయూత' అనే వీడియో ప్రదర్శన అందరిని కదిలించింది.

ఇక ఆఖరు రోజున సో॥ దేవ్ - 'సమయ నిర్వహణ' (Time Management), సోదరి సీత - 'వాస్తవ ఆలోచనలు' (Positive Thinking) అనే విషయాల మీద ప్రజంటేషనును ఇచ్చారు. ఈ మూడు రోజుల సభల వలన తాము మంచి స్వచ్ఛమైన గాలి పీల్చుకొంటున్నట్లు, ఎంతో విశ్రాంతిగాను ఉన్నవని ఆఖరున పాల్గొన్నవారు తెలిపారు. వారిపై గొప్ప ప్రభావం చూపించి, వారిలో ఎన్నో మార్పులను ఈ కార్యక్రమం తీసుకువస్తుంది. సిట్టింగుల తరువాత తాము ఎంతో తేలికదనాన్ని అనుభవించామని చాలమంది వ్యక్తపరిచారు.

## 'నేను' నుండి 'వారు' గా అంతరంగ వికాసం

తిప్తూర్, 13-14 డిసెంబర్, 2008

సంపూర్ణ మానవత్వం లేదా దివ్యీకరణ అనే లక్ష్యసాధన కోసం, ఆత్మవికాసం సహజమార్గం ద్వారా సాధ్యమని మాస్టరుగారు పదే పదే వక్కాణించారు. ఈ విషయంలో మనం ఉపయోగించే పనిముట్లు, ధ్యానం, నిర్మలీకరణ మొదలైనవి. ఈ దిశగా క్రొత్త ఆశ్రమం తిప్తూరులో రెండు రోజుల కార్యక్రమం నిర్వహింపబడింది.

తిప్తూర్, తుంకూర్, షిమోగా, భద్రావతి నుండి దాదాపు 130 మంది అభ్యాసీలు ఇందులో పాల్గొన్నారు. మొదటిరోజు సత్సంగంతో ప్రారంభమైంది.సో॥బి .జి.సుబ్రమణ్య,సో॥శ్రీ నివాసగార్లు' మతము-ఆధ్యాత్మికము', 'గురువర్యుల పాత్ర, దాని ప్రాముఖ్యత' అనే విషయాలమీద ప్రసంగించారు. 'మనమంతా ఇక్కడ ఉన్న ఉద్దేశ్యమేమిటి? ఈ అన్నిటిలోను మాస్టరుగారి పాత్ర ఏమిటి? మరీ ముఖ్యంగా - వీటిలో మన పాత్ర ఎలా ఉండాలి? ఒక్క సంసిద్ధతే చాలా?' ఈ ప్రసంగాలు మాలో ఇటువంటి ప్రశ్నలను రగిలించాయి.

సోదరి మంజుల ప్రసంగం 'సౌశీల్య నిర్మాణం' మీద సాగింది. అది నిజంగా మన తరఫున మనమేమి చెయ్యాలి అని కళ్ళు తెరిపించినట్లయింది. మనం యదార్థంగా ఎలా తయారవ్వాలో ఆ విధంగా తయారవ్వడానికి మనమేమి చెయ్యాలి అనే విషయం మీద ధ్యానింపజేసింది.

రెండవరోజు కార్యక్రమం సహజమార్గ సాధన మీద సాగింది. ధ్యానం, నిర్మలీకరణ, ప్రార్థన ఇంకా వివిధ విషయాలమీద ప్రసంగాలు, అభ్యాసీల ప్రశ్నలు, వాటికి వివరణలతో సాగింది. ఆఖరున 'నేనూ, నా మాస్టర్' అంటూ అభ్యాసీలు మాస్టరు సమక్షంలో పొందిన అనుభవాల సమాహారంతో నడిచింది. ఆ అనుభవాలలో చాలవరకూ, క్రొత్తగా చేరి, ఇంకా మాస్టరుగారిని చూడని అభ్యాసీలను కదిలించి, ఎంతో స్ఫూర్తిని నింపాయి. సాయంత్రం సత్సంగంతో కార్యక్రమం ముగిసింది. ఈ రెండు రోజులలో మేము నేర్చుకున్న దానిమీద ధ్యానించి, వాటిని మా జీవితాలలో ఆచరించాలనే గట్టి సంకల్పంతో ఇంటి ముఖం పట్టాము.





## మహారాష్ట్ర-గోవా ప్రశిక్షకుల సెమినార్

2008 నవంబరు 14 నుండి 16 వరకు, మహారాష్ట్ర జోన్‌లోని ప్రశిక్షకులకు సెమినార్ పూణె రిట్రీట్ సెంటర్, పన్‌షెట్‌లో నిర్వహించబడింది.

నలభై మంది ప్రశిక్షక సోదర సోదరీమణులు హాజరయ్యారు. జోనల్ ఇన్‌ఛార్జి, డా॥ సుభాష్ వైద్య దీనిని నవంబరు 15న ప్రారంభించారు. ఉదయం పూట 'గురువందనం - (మన ముగ్గురు మాస్టర్ల పని), 'సహజమార్గ సాధనా పద్ధతి' అనే విషయాల మీద ప్రజంటేషను జరిగింది. ఇక సాయంకాలం మూడు విషయాలుగా విభజించబడింది. అవి - ఉత్సుకత చూపిన వారికి సహజమార్గాన్ని పరిచయం చేయడం, సంస్థ కార్యంలో ప్రశిక్షకుల పాత్ర, వారి పని, అభ్యాసీలకు సిట్టింగులివ్వడం.

16వ తేదీన ఉదయం ప్రశిక్షక-అభ్యాసీల చర్చలు, మంచి నడత విషయంలో సూచనలు, ఆశ్రమ నిర్వహణ, అక్కౌంట్లు వ్రాయడం మొదలైన విషయాల మీద సాగింది.

సంస్థ కార్యక్రమాలలోను, ఆధ్యాత్మికతలోను ప్రశిక్షకుల పాత్ర ఏమిటి అన్న విషయం ఈ సెమినార్ ద్వారా తమకు అవగతమైందని చాలమంది ప్రశిక్షకులు అభిప్రాయపడ్డారు. ఈ మధ్యకాలంలో ప్రశిక్షకులుగా చేయబడ్డ వారిలో కలిగిన సందేహాలన్నీ, అవి వాళ్ళు ముందే అడిగారా అన్నట్లుగా, అన్నింటికీ దీని ద్వారా సమాధానాలు దొరికాయని అభిప్రాయపడ్డారు. తన కార్య నిర్వాహకులపై మాస్టరుగారికున్న ప్రేమపూర్వకమైన అక్కరను తెలుపుతుంది. హృదయపూర్వకంగా కష్టించి పనిచేసి తద్వారా ఆయనకు సంతోషాన్ని కలగజేద్దాం.

శ్రీరామచంద్ర మిషన్®
# ఎఖోస్ ఇండియా
జనవరి 2009 సభ్యులకు మాత్రమే సంపుటి 2 సంచిక 1

## విద్యాలయాల్లోనికి దాడి - జోధ్‌పూర్, రాజస్థాన్





నవంబరు 6 నుండి 9 వరకూ జోధ్‌పూర్ సెంటరు వారిచే, వివిధ విద్యాలయాలలో సహజమార్గం మీద ప్రసంగాలు నిర్వహించబడ్డాయి. లాల్ బహదూర్ శాస్త్రి ఇంజనీరింగ్ & రీసెర్చి సెంటరు, మార్వార్ ఇంజనీరింగ్ కాలేజి, మరియు రిసెర్చి సెంటర్లలో 'విజ్ఞానశాస్త్రము – ఆధ్యాత్మికత' అనే విషయం మీద జరిగింది. 150 మంది విద్యార్థులు ఉపాధ్యాయ బృందం హాజరు. టౌను హాలులో 'ఆధ్యాత్మికత–సఫలమైన జీవితానికి మార్గం' అనే విషయం మీద జరిగిన దానికి 600 మంది హాజరయ్యారు. 'యోగ–సహజమార్గము' అనే విషయం మీద జై నారాయణ వ్యాస్ విశ్వ విద్యాలయ ఎక్స్‌టెన్షన్ లెక్చర్ సెల్‌లో నిర్వహింపబడిన దానికి 150 మంది ఉపాధ్యాయ బృందం హాజరు. 'చట్టము–ఆధ్యాత్మికత' అన్న విషయం మీద నేషనల్ లా విశ్వ విద్యాలయంలో నిర్వహించిన దానికి 150 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరు.

SMRI డైరెక్టరు డా॥ కె.ఎస్. బాలసుబ్రహ్మణ్యం గారు ప్రసంగించారు. 'మానవ మేధస్సుతో కృత్రిమంగా సృష్టించబడిన ఏ దేవుడికీ పేరుపెట్టి ప్రార్థించడం కాని, లక్షణాన్ని ఆపాదించడం కాని, సహాయాన్ని కోరడం కాని ఆధ్యాత్మికత చేయదు. కాని నామరహితుడు, నిరాకారుడు, నిర్గుణుడు అయిన శాశ్వత, అనంత మూలతత్వం వైపు మనిషి ధ్యాసను మళ్ళిస్తుంది. అటువంటి ప్రయత్నం మానవ జాతిని ఒకటిగా చేసి, ఏ ప్రాంతం వారైనా, ఏ దేశం వారైనా, ఏ మతం వారైనా అందరిని సంఘటితం చేస్తుందని, అదే ఇప్పుడు లేదని అన్నారు. ఆధ్యాత్మికతను ఈ విధంగా పరతత్వం కొరకు అణకువతో విస్తారంగా ఆచరిస్తే, అటువంటి ఉన్నత సంఘటిత శక్తి తయారవు తుందన్నారు. 10–12 మంది సోదర సోదరీమణులు ఈ పద్ధతిలో ప్రవేశించారు..

## గుజరాత్‌లో గోష్టి కార్యక్రమం

చిన్న చిన్న సెంటర్లలో అభ్యాసీలతో చర్చాగోష్టి జరపడానికిగాను క్రొత్తవాళ్ళు ఉంటే బాగుంటుందనిపించింది. ఈ విషయంలో లోతుగా చర్చించిన మీదట ఒక సెంటరు వాళ్ళు, మరొక సెంటరుకు వెళ్ళి కనీసం ఒక పూటైనా అక్కడి అభ్యాసీలతో గడపాలని, అలా అయితే ఒకరి భావాలు మరొకరు పంచుకోవడం చక్కగా వీలవుతుందని భావించడం జరిగింది. ఆతిథ్య సెంటరు వారికి ఇది చాల ఉపయోగకరంగా ఉన్నది. అందుకు ప్రతిగా రెండవ సెంటరువారు ఒకటి, రెండు నెలల లోపల మొదటి సెంటరుకు వచ్చి వారితో గడపాలి.

ఇలా ఒకరి భావాలు మరొక క్రొత్త వారితో పంచుకోవడం వలన వాళ్ళ వాళ్ళ భావాలలో స్పష్టత ఏర్పడుతుంది. రెండు సెంటర్లలోని మంచి, యోగ్యమైన సాధనా విషయాలు చర్చించుకోవడం జరుగుతుంది. అభ్యాసీలు ప్రక్క సెంటర్లకు వెళ్ళి గడపడం వలన వారిలో సోదరభావం పెల్లుబుకుతుంది.

అటువంటి ఒక కలయిక వాపి నుండి 25 కి.మీ. దూరంలో నున్న డామన్‌లో జరిగింది. సిల్వస్సా (శాటిలైట్ సెంటరు), వాపి సెంటర్లనుండి అభ్యాసీలు ఒకరోజు డామన్‌లో గడిపారు. ఈ సెంటర్లు దక్షిణ గుజరాత్‌లో, సూరత్ ముంబయి మధ్య ఉన్నాయి. అటువంటి కార్యక్రమాలు జరిపిన సెంటర్లన్నింటి లోను ప్రేమాభిమానాలు వెల్లివిరిసి సెంటరు పెరుగుదలకు దోహదపడ్డాయి.

## బల్లియా సెంటరులో గ్రూపు చదువులు



SMRTI వారు ప్రచురించిన పుస్తకాలలోనివి షయాలనువ ా సెంటరులో ప్రతి ఆదివారం సత్సంగంత ౕరువాతఒ కన ౕంట సేపు చదవడం జరుగుతోంది. నాలుగైదు గ్రూపులుగా చేసి, వారికిచ్చిన స్టడీ మెటీరియల్ చదవడానికి ఒకవారం సమయ మిచ్చి, ప్రతి గ్రూపు నుండి ఒక్కొక్క స్పీకరును ఎంపిక చేయడం జరిగింది. మాస్టరుగారి బోధనల ప్రకారం భౌతిక, ఆధ్యాత్మిక విషయాల అవగాహనకు సంబంధించిన మెటీరియల్‌ను జాగ్రత్తగా ఎంచడమైంది. ఈ చదువులు 2008 నవంబరులో మొదలైంది. దీనివలన, ఇందులో పాల్గొన్న యువతలో ఎంతో మార్పు కనబడింది. వారం అంతా, సాయం సమయాలలో వారికిచ్చిన విషయ సేకరణలోనూ, పుస్తకపఠనంలోనూ చక్కగా పాల్గొని, ఆదివారం కొరకు తయారయ్యారు.

మొదట్లో కొంచెం తటపటాయించినా, రెండు వారాల తరువాత ఇది మాస్టరు గారు వారికిచ్చిన సదవకాశమని, మాట్లాడేది వారు కాదు మాస్టరుగారేనని, అనవసర కార్యకలాపాలలో సమయం వృథాచేసే బదులు కాలాన్ని సద్వినియోగపరుస్తున్నామని భావించడం జరిగింది. వారిలో వచ్చిన పరివర్తనకు ప్రతి అభ్యాసీ ఆశ్చర్యపోయారు. ఇది మాస్టరు పట్ల విశ్వాసము, ప్రేమ వృద్ధి పొందిస్తున్నది.

ఒక వారం తరువాత, సత్సంగానికి వచ్చిన అభ్యాసీలలో ఎవరికైనా పని ఉంటే వెళ్ళవచ్చునని చెప్పిన తరువాత కూడ, అభ్యాసీలందరూ ఆశ్రమంలోనే ఉండి, అందులో పాలుపంచుకున్న వారు, చెప్పిన విషయాలను వినడానికి ఉండి పోయారు.

అవగాహన, ఓర్పు, ప్రేమ, క్షమాగుణం మాకు ప్రసాదించమని, దానిని పొందడానికి తగిన శక్తిని ప్రసాదించమని మాస్టరుగారిని వేడుకుంటున్నాము.

## NSIC, న్యూఢిల్లీలో ఓపెన్‌హౌస్

జాతీయ చిన్న పరిశ్రమల సంస్థ (The National Small Industries Corporation Ltd.), ఓఖలా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూఢిల్లీలో 2008 డిసెంబరు 4న ఒక ఓపెన్‌హౌస్ నిర్వహించబడింది. సంస్థ యొక్క ఉన్నత పదవులలో ఉన్న వారితో సహా 45 మంది హాజరయ్యారు.

'సమతుల్య జీవనం కోసం ధ్యానం' అనే విషయంపై జరిగింది. సో॥ ఎ.పి. పల్టా నాంది పలికి, వక్తల పరిచయం కావించారు. సో॥ గ్యాన్ సరిన్, సోదరి శోభన క్లుప్తంగా సంస్థ గురించి, వారికిచ్చిన విషయం గురించి ప్రసంగించారు. తరువాత ప్రశ్న జవాబుల పర్వం నడిచింది.



# శ్రీరామచంద్ర మిషన్®

# ఎఖోస్ ఇండియా

జనవరి 2009 | సభ్యులకు మాత్రమే | సంపుటి 2 సంచిక 1


## యోగాశ్రమం - తిరుపతి

2.5 ఎకరాల స్థలంలో నిర్మించబడిన తిరుపతి సెంటరు, మన సంస్థ యొక్క మొట్టమొదటి సెంటరు కావడం విశేషము. అది 1965లో, బాబూజీ మహరాజ్‌గారిచే శంకుస్థాపన కావింపబడి, నిర్మింపబడి, దినదిన ప్రవర్ధమానమవుతున్నది. ఒక చక్కని అందమైన ప్రదేశంలో, తిరుమల కొండలకు, కపిల తీర్థం జలపాతంకు చేరువలో నిర్మించబడింది.



Meditation Hall

ఈ సెంటరు మొట్టమొదటి ప్రశిక్షకులైన డా॥ కె.సి. వరదాచారిగారి శిక్షణలో ఈ సెంటరు అభ్యాసీలు అత్యుత్తమ శిక్షణను పొందారు. అది ప్రారంభించిన నాటినుండి తమ దక్షిణ భారతదేశ పర్యటనతో ముడిపెట్టుకొని, పూజ్య బాబూజీ గారు ప్రతి సంవత్సరం క్రమం తప్పక ఈ సెంటరును సందర్శించేవారు. 1990లో ఈ సెంటరు తన సిల్వర్ జూబ్లీని సెలబ్రేట్ చేసుకున్నది. దానికి మాస్టరుగారు హాజరై, అభ్యాసీలను దీవించారు.



Library

డా॥ సి. రాజేశ్వరిగారు దానం ఇచ్చిన చిన్న కట్టడంతో 1965లో ప్రారంభమైన ఈ సెంటరు క్రమంగా ప్రవర్ధమానమయింది. ఇప్పటి క్రొత్త ధ్యానమందిరం 1994లో మాస్టరుగారి కరకమలములతో ప్రారంభింపబడింది. దాదాపు వెయ్యిమంది అభ్యాసీలకు సరిపడుతుంది.

1984 డిసెంబరులో సహజమార్గ పరిశోధన విభాగము తిరుపతిలో స్థాపింపబడింది. ఇక్కడ ప్రస్తుతం 900 మంది అభ్యాసీలున్నారు. క్రమం తప్పకుండా బహు విధాలైన కార్యక్రమాలు నిర్వహింపబడుతున్నాయి.

ఈ ఆశ్రమంలో చక్కని లైబ్రరీని నిర్వహిస్తున్నారు. అది అన్ని రోజులూ తెరిచి ఉంటుంది. ఎంతో మంది అభ్యాసీలు మన సంస్థ సాహిత్యాన్ని చదువుతూ, దీనిని ఉపయోగించుకుంటున్నారు. పిల్లలకు ఇన్‌డోర్, అవుట్‌డోర్ ఆటలు వగైరా సమీకరింపబడ్డాయి. క్రొత్తవారి సౌకర్యార్థం ప్రతి ఆదివారం రోజున 'Welcome Desk' ఉంటుంది. క్రొత్తగా వచ్చిన వారికి సంస్థ గురించి, సాధన గురించి వివరిస్తారు.

ఆశ్రమంలో వివిధ వాలంటరీ సేవలలో అభ్యాసీలు చక్కగా పాల్గొంటారు.



Driveway

From the Archives





First Building



Children's Area

**To subscribe to this Newsletter please visit [http://www.srcm.org/centers/as/in/newsletter/index.jsp](http://www.srcm.org/centers/as/in/newsletter/index.jsp)**
**For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**


© 2008 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved.
"Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.
This Newsletter is intended exclusively for the members of SRCM.